# తనదాకా వస్తే కానీ...

– కన్నెగంటి అనసూయ

మ్యారేజ్ సర్టిఫికెట్ తీసుకోవడం ఇంత కష్టమని నాకింతవరకూ తెలీదు. ఏదో వివరాలవీ వ్రాసుకుని వెంటనే ఇచ్చేస్తారనుకున్నాను. కానీ మరీ ఇలా... ఇన్ని సార్లు తిరగాల్సి వస్తుందనుకోలేదు.

ఏదో పాస్‌పోర్ట్‌కి అప్లై చేయడానికి మ్యారేజ్ సర్టిఫికెట్ కావాలంటే వచ్చానుగానీ ఇది తీసుకుని రవిమీద కోర్టులో దావా వెయ్యబోతున్నానా..ఏంటి..అమ్మో ఆ తిప్పలేవో రవే పడతాడ్లే. నాకెందుకనుకంటూ వెనక్కి తిరిగిన నాకు రవి ఎదురై గేలి చేస్తున్నట్లనిపించింది.

''అనూ...పగలంతా ఖాళీగా గడకపోతే ఒక పని చెయ్యరాదూ...'' అన్నాడు ముందు రోజు ఆఫీసుకి వెళ్ళబోతూ.

''ఏంటని'' అడిగాను.

''నెలానెలా పదిహేనురోజులు నాకు ఊపిరి సలపనంత పనులున్నాయి. నీవు కాస్త రిజిస్ట్రార్ ఆఫ్ మేరేజెస్ ఆఫీసుకెళ్ళి మన మేరేజ్ సర్టిఫికెట్ తీసుకోరాదూ...పాస్‌పోర్ట్‌కి అప్లై చేద్దాం.''

''ఎందుకు పాస్‌పోర్ట్?'' అనడిగాను నుదురు చిట్లిస్తూ.

''యుఎస్‌కి ట్రై చేస్తున్నానోయ్. ఎలాగూ వారంరోజుల్లో జావా చేయడం పూర్తయిపోతుంది. పేపర్సు పంపిస్తే ప్రాసెసింగ్ చేయిస్తానన్నాడు రాజు. బై లక్ ఛాన్సు తగిలిందనుకో.... అప్పుడు హడావుడి పడేకంటే ఇప్పట్నుంచే మన ప్రయత్నాల్లో మనముంటే బెటరుకదా. ఏమంటావ్? ఇప్పట్నుంచే మొదలుపెడితే పాస్‌పోర్టు వచ్చేసరికి...నెలరోజుల దగ్గర దగ్గర పడుతుంది.''

''పాస్‌పోర్టుకి మేరేజ్ సర్టిఫికెట్ ఎందుకు?''

నవ్వాడు. ''నువ్వు నా పెళ్లానివని రుజువేంటి?''

''ఫోటోలున్నాయిగా?'' అమాయకంగా అడుగుతున్నట్లనిపించినట్టుంది రవికి. బిగ్గరగా నవ్వాడు.

''పిచ్చిమొద్దూ! పెళ్ళి చేసుకోకపోయినా ఫోటోలు తీయించుకుని మోసం చేయవచ్చుకదా. అందుకని రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయించామనుకో...గవర్నమెంటు దృష్టిలో మనకి నిజంగా పెళ్లయినట్టన్నమాట'' అన్నాడు నా చెవి మెలిపెడుతూ.

''ఏంటో...పెళ్లిళ్ళక్కూడా రిజిస్ట్రేషన్లు మరీ చోద్యం కాకపోతే! పల్లెటూళ్ళలో ఇవన్నీ వుంటాయా ఏవన్నానా. పచ్చని తాటాకు పందిట్లో చుట్టూ వ్రేలాడుతున్న మామిడి తోరణాల క్రింద బాండు మేళం, భజంత్రీలు మోగిస్తుంటే బాపనాయన మంత్రాలు చదువుతూ జీలకర్రా బెల్లం పెట్టించి సూత్రం కట్టిస్తాడు. ఆ పెళ్లికొచ్చిన పెద్దలకంటే ఇంకెవరు కావాలి సాక్ష్యానికి. అమ్మో...ఇదెక్కడి గొడవ? అభిమానాలకి, ఆప్యాయతలక్కూడా సర్టిఫికెట్ కావాలంటారేమో ముందు ముందు...'' అలా అనుకోగానే నవ్వొచ్చింది.

''ఏంటీ పెళ్ళనగానే ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లిపోయావా?'' అన్నాడు కన్ను గీటుతూ.

''సర్లేగానీ..ఆ ఆఫీసు ఎక్కడుందో చెప్పండి'' అన్నాను కుడి చేత్తో రవిని దూరంగా నెడుతూ.

''ఏంటి అనూపా...రెండేళ్లనుంచీ హైదరాబాద్‌లో వుంటూ అమీర్‌పేటలో పనున్నా నేను తీసుకెళ్లాల్సిందేనా. ఇలా అయితే ఎలా! నీ అంతట నువ్వెళ్లి పనులు చక్కబెట్టుకోవాలి. ఎప్పుడు నేర్చుకుంటావ్?'' అన్నాడు కొంచెం విసుగ్గా చెయిర్ లాగి డైనింగ్ టేబుల్ ముందు కూర్చుంటూ.

''సరే...నీకో టెస్టు పెడుతున్నాను. ఏంటంటే రిజిస్ట్రార్ ఆఫీసు ఎక్కడుందో తెల్సుకోవడం దగ్గర్నుంచీ సర్టిఫికెటు ఇంటికి తెచ్చేవరకూ మొత్తం నీ రెస్పాన్సిబిలిటీ. ఓకే. నో హెల్ప్...నో ఎడ్వయిజస్. ఈ టెస్టులో నువ్వు పాసయితే నీకో మంచి గిఫ్ట్. సరేనా!'' అన్నాడు అన్నం కలుపుతూ.

''అబ్బా వద్దులే రవీ. ప్లీజ్ నాకసలే ఇంగ్లీషు సరిగా రాదు. ఎవరైనా గట్టిగా ఇంగ్లీషులో మాట్లాడితే ఆన్సరైనా ఇవ్వలేను. ప్లీజ్ నన్నొదిలేయ్'' అన్నాను గారాలు పోతూ.

''ఇంగ్లీషు రావడానికీ దీనికి ఏం సంబంధం లేదమ్మా. నీవేం ఫీలవకు. ఇలా వెళుతూ ఉంటేనే హౌ టు మూవ్ ఇన్ పబ్లిక్ అండ్ హౌటు బిహేవ్ విత్ పబ్లిక్ అనేది తెలుస్తుంది. రేపెలాగూ యుఎస్‌లో ఉండబోతున్నావుకదా. ధైర్యం చేయి. గోఏహెడ్'' కొంటెగా అంటున్న రవి చెవి మెలేశాను.

అందులోనూ పెళ్లయినప్పట్నుంచీ ఇల్లు తప్ప వేరే పనేంలేక బయటకు రాలేదేమో ఈ మాత్రం దానికే అమ్మో అన్పిస్తోంది.

ఆ ఆఫీసు ఎక్కడుందో వాళ్ళనీ వీళ్ళనీ అడిగి తెల్సుకునేసరికే సగం ఓపిక అయిపోయింది. ఆఫీసయితే తెల్సింది. పనంతా అలాగే వుంది.

అడ్రసు ప్రకారం ఆఫీసుకి చేరుకున్నాను. ఆ ఆఫీసును చూడగానే ఇదే అని రూఢీ చేసుకున్నాక గెలిచినంత సంబరమైపోయింది.

కానీ ఏం లాభం? అక్కడ క్లర్కు చెప్పింది విన్నాక సంబరం కాస్తా అంబరం ఎక్కి కూర్చున్నట్లయింది.

పెళ్ళప్పుడు తీసిన రెండు ఫోటోలట. ఇంకా నయం. పెళ్లి వీడియో కేసెట్టు అదివేసి చూపించటానికి టీవీ, వీసీఆరూ తెమ్మనలేదు. అక్కడికి బతికిపోయాం. డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్లట. పోనీ ఇంతవరకైతే ఫర్వాలేదు. కానీ మేమిద్దరం కాక మరో ముగ్గురు సాక్షులంట. సింగినాదం...వంకాయ్. నా పెళ్లికి వచ్చినవాళ్ళు ఇక్కడెక్కడున్నారో నాకెలా తెలుస్తుంది. అదే మాట రవితో అంటే నెత్తిమీద ఒక్కటి మొట్టాడు.

''పిచ్చిమొద్దూ...పెళ్లికి వచ్చినవాళ్ళే అక్కర్లేదు. ఇరుగూ పొరుగూ ఎవర్నయినా తీసుకెళ్లవచ్చు. అయినా ఈ విషయం నువ్వు కనుక్కోవాల్సింది. నేను ముందే చెప్పానుకదా. నో హెల్ప్, నో అడ్వయిజస్ అని అని...'' కొంచెం ఆగి–

''సరే ఒప్పందాన్ని వదిలి నీకు ఈ చిన్ని సలహా చెప్పేశాను కాబట్టి నీవు గెలిస్తే నీకు నేనివ్వబోయే గిఫ్ట్ తీసుకున్నాకా సగం నాకు తిరిగివ్వాలి. గుర్తుంచుకో...''


''సర్లే...'' అంటూ తీవ్రంగా ఆలోచించడం మొదలెట్టాను. ఎవరొస్తారబ్బా. ఎలాగూ ఉండేది అపార్ట్‌మెంట్స్‌లోనే కాబట్టి పెద్ద కష్టం కాకపోవచ్చు. కానీ పెద్దగా ఎవరితోనూ పరిచయాల్లేవే! ఎలా ప్రొసీడవ్వాలబ్బా అని ఆలోచిస్తుంటే ఐడియా ఫ్లాష్‌లా వెలిగింది.

అయిడియా వచ్చిందే తడవు వంటింట్లో దూరాను. అక్కడ నేను చేస్తున్న హడావుడి చూసి ఏంటని అడిగాడు రవి. ఏం లేదని చెప్పి పంపేశాను వంటింట్లోంచి. చెప్తే ఎక్కడ వేళాకోళం చేస్తాడో. ఆ ఎంజాయ్ చేసే మూడ్ కూడా లేదు.

భోజనంతోపాటు వడ్డించిన పాయసం, పులిహోర తింటూ మళ్లీ అడిగాడు ఏంటీ సంగతని.

''ఏముందీ! పాపం ఉదయం పదిన్నరకి అన్నం తిని వెడతారు. రాత్రి ఎనిమిదింటికి వచ్చి తిన్నగా టేబుల్ దగ్గరకి చేరతారు. ఈమధ్యలో ఎన్ని రకాలు చేసినా ఒక్కదాన్నీ తినాల్సి వస్తోంది. మీరేమో ఏమీ తిన కుండా... అందుకని మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేద్దా మని... బాగున్నాయా?' అన్నాను అమాయకంగా ముఖం పెట్టి. అబ్బ..తెగ పొంగిపోయాడు.

రవి అలా వెళ్లాడో లేదో ఇలా పరుగెత్తాను.



పాయసం,
పులిహోర మూడు వేర్వేరు గిన్నెల్లో
సర్ది బయలుదేరాను ఎన్నుకున్న సాక్షులింటికి.

పుట్టినరోజని చెప్పి నేనిచ్చినవి తీసుకుని బొట్టూ తాంబూలం ఇచ్చి మరీ పంపిన ఆంటీలకి మనసులోనే సారీ చెప్పుకున్నాను.

తర్వాత వారానికి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ముందున్న పుస్తకంలో మా పెళ్లికి సాక్షులుగా సంతకం చేస్తున్న ఆ ముగ్గుర్నీ చూస్తూ కళ్లెగరేసాడు రవి 'తక్కువ టైంలో వీళ్లని బాగా పెట్టావే లైన్లో' అన్నట్లు.

''ఏవమ్మో... రిజిస్ట్రార్ ఆఫీసులో మీకు మళ్లీ పెళ్ళ యినట్టే లెక్క'' రిసెప్షన్ ఎక్కడో చెప్తే అంటూ ఆట పట్టిస్తున్న వాళ్ళని చూస్తూ–

''మొదటిసారి చేసుకున్నందుకే నా బాధ ఇంకా తగ్గ లేదు. ఈ సమయంలో మీరే ఏ చల్లని ధమ్సప్ తెచ్చి నన్ను చల్లబరచాలి ఆంటీ'' నాటక ఫక్కీలో రవి అన్న మాటలకి ఉడుక్కుంటూ చెయ్యెత్తాను. అది ఆఫీసన్న సంగతి మరచిపోయి.

ఫకాల్న నవ్వారంతా.

సంతకాలన్నీ అయ్యాక ఆ పుస్తకాన్ని తీసుకుని రిజి స్ట్రార్‌గారి గదిలోకి వెళ్లాడు అసిస్టెంట్ రిజిస్ట్రార్ మమ్మల్ని కూడా రమ్మంటూ.

రిజిస్ట్రార్ చెక్ చేస్తూ మా పేర్లడిగాడు ఆ పెద్దాయన. తర్వాత మా పెళ్లి ఏ సంవత్సరంలో అయిందో అడి గాక 'రేపు రండ'ని చెప్పాడు ఇక వెళ్ళండన్నట్టు. బయటకు వచ్చేశాం.

ముగ్గురికీ పేరుపేరునా థాంక్స్ చెప్పి మర్నాడు సర్టి ఫికెటు తెచ్చుకుందామని అదే ఆఫీసుకెళ్లాను వాళ్ళు చెప్పిన టైముకి.

నిన్న అంతసేపు వాళ్ళముందే ఉన్నాను. అయినా ఏం పని మీదొచ్చారని అడుగుతున్న అసిస్టెంటు రిజి స్ట్రార్‌ని చూసి ఒళ్ళు మండిపోయింది.

అయినా తమాయించుకుని నిన్న సాక్షుల్తోసహా వచ్చి పెళ్ళి రిజిస్టర్ చేయించిన సంగతిని గుర్తు చేసాను. ఏం మాట్లాడలేదు.

అతని ముందున్న కుర్చీల్లో ఎవరో ముగ్గురు కూర్చు న్నారు. ఒకాయన నిలబడి వున్నాడు.

ఇంకో పక్క ఒక చిన్న జంట నిలబడి వున్నారు. చూడ్డానికి ముచ్చటగా వున్న ఆ ఇద్దరూ నిన్న మా ముందే దండలు మార్చుకుని పెళ్లి చేసుకున్నారు. స్వీట్లు కూడా పంచారు అందరికీ.

సర్టిఫికెటు తీసుకోబోతూ పెళ్లికొడుకు (ఎంతో తెలీ దుగానీ) డబ్బులివ్వబోతే రిజిస్ట్రార్ తీసుకోలేదు.

అబ్బ...ఎంత నిజాయితీ అనుకున్నాను మనసులో.

''పెద్ద డాక్టరువి. నీ లెవెల్‌కి తగదయ్యా. ఇంకా కొంచెం'' అన్నాడు బిగ్గరగా నవ్వుతూ.

జేబులోంచి వాలెట్ బయటకు తీసి దాన్లోంచి అయి దువందల నోటుకు అది కూడా కలిపి ఇచ్చేసరికి చాటంత ముఖం చేసుకుని సర్టిఫికెట్ అందిస్తూ 'హేపీ మ్యారీడ్ లైఫ్' అంటూ షేక్ హ్యాండిచ్చాడు. నాకు మాత్రం ఒళ్ళు మండిపోతోంది. ఎంత నిర్మొహమా టంగా చెప్పాడు చాలదని.

ఆశ్చర్యపోయాను. గవర్నమెంటు ఆఫీసుల్లో లంచాల సంగతి చదవడమేగానీ చూడలేదు. ఇదే మొదటిసారి... ఛీ... ఛీ...

వీళ్ళపై ప్రభుత్వం ఎంత నిఘా వుంచి ఏం లాభం? వీళ్ళ పని వీళ్లదే. ఇంతగా పాతుకుపోయిన అవినీతిని ఏ ప్రభుత్వం మాత్రం కూకటివేళ్ళతో పెకిలించగలదు.

ఎవరి మటుకు వాళ్ళకుండాలి. తీసుకోకూడదని



## అదన్నమాట!

''సావిత్రమ్మ మొగుడికి నిన్న రాత్రి వాంతులూ, విరోచనాలు పట్టుకుంటే హాస్పిటల్లో చేర్చారట. పరిస్థితి చాలా సీరియస్‌గా వుందట'' చెప్పింది అనంతలక్ష్మి.

''అయితే నిన్న నేను చేసిచ్చిన జాబ్‌టక్ కిచిడీ తను తినకుండా మొగుడికి మాత్రమే పెట్టిందన్న మాట ఆవిడగారు'' పొరపాట్న నోరు జారి నాలి క్కరుచుకుంది వంటల రచయిత్రి వరలక్ష్మి.

## ఉండి ఛస్తేగా?

''నువ్వు తుపాకీతో ఆరుసార్లు షూట్ చేసినప్పటికీ ఆ దొంగ నీమీద తిరగబడి నిన్ను తుక్కు తుక్కుగా తన్నాడా? అదెలా?'' ఆశ్చర్యంగా అడిగాడు వాకబ్.

''ఆ తుపాకీలో గుళ్లుండి ఛస్తేగా?'' మూలుగుతూ చెప్పాడు పోలీస్ కానిస్టేబుల్ జాకబ్.

## వాళ్ళంతా...

''మీ ఇంటి ముందు ఎప్పుడు చూసినా అంత మంది బిచ్చగాళ్ళు కనిపిస్తారేంటి?'' అడిగాడు ఆరాత్రావ్.

''వాళ్లా...? వాళ్ళంతా నా ఓల్డ్ క్లయింట్స్‌లే'' చెప్పాడు వకీలు గుంజేరావ్.


## అప్పుడు

''ఆమధ్య ఒకరోజు నేను హెలీకాప్టర్‌లో ప్రయాణిస్తుండగా?'' అంటూ ఇంకా ఏదో చెప్పబోయాడు భిక్షపతి.

''నువ్వు హెలికాప్టరెక్కావా? ఎప్పుడూ?'' మధ్యలోనే అడ్డు తగుల్తూ ఆశ్చర్యంగా అడిగాడు భిక్షపతి.

''మొన్న మా ఏరియాలో వరదలొచ్చినప్పుడు'' గొప్పగా చెప్పాడు భిక్షపతి.

**-సుజీవన** (వారాసిగూడ)




వీళ్ళకుండాలి. ఇవ్వకూడదని వాళ్ళకుండాలి. మానసికంగా మనుష్యుల్లో ఆ మార్పు వచ్చినప్పుడే ఈ అవినీతి అంతమయ్యేది. కానీ అలా ఆలోచించేదెవరు?

''నువ్వు మాత్రం తక్కువా? పుట్టినరోజుని అబద్ధం చెప్పి స్వీట్లు ఇచ్చి మరీ తెచ్చావుగా సాక్షుల్ని. అబద్ధాలు చెప్పడం అవినీతి క్రిందకు రాదా?''

నా మనసు నా ఎదురుగా నిలబడి నన్నడిగిన ప్రశ్నలోని లాజిక్కుకి ఉలిక్కిపడ్డాను.

నిజమే! ఎవరి స్వార్థం వాళ్ళది. ఎవరూ అతీతులు కాదు నాతోసహా. అలా అనుకున్నాక కాస్త కుదుటపడింది మనసు.

టెస్టులో గెలిచానన్న ఆనందం అణగారిపోతుంటే నా వంతు రానే వచ్చింది.

కేబిన్‌లో ఇంకెవ్వరూ లేరు అసిస్టెంట్ రిజిస్ట్రార్ నేనూ తప్ప.

ఏంటన్నట్లు చూసాడు. ఆయనకి తెల్సు నా పనేంటో. ఇందాకే చెప్పాను. మళ్లీ అదే ప్రశ్న.

''నిన్ననే రిజిస్టర్ చేయించామండీ'' వినయంగా చెప్పాను. అప్పటికే మనసులో ఒక ప్లాన్ ఫ్రేమ్ అయిపోయింది మోసాన్ని మోసంతోనే జయించాలన్నట్టు.

ఎవరైనా భయపడేది మొదటిసారి తప్పు చేసేటప్పుడే. ఒకసారంటూ తప్పు చేసాక ఇంకేముంటుంది వెనక్కి తిరిగి చూడ్డానికి.

పుట్టినరోజని ఎప్పుడైతే అబద్ధం చెప్పిందో అప్పుడే తను దారి తప్పింది.

ఇంక ఇప్పుడు భయమెందుకు. కాబట్టి యుక్తితోనే సాధించాలనుకున్నాను.

అవసరమైన ఫీజు కట్టామో లేదో ఒకసారి చూసి సాక్షి సంతకాలని కూడా పరిశీలించాక అక్కడున్న రిజిస్టర్‌లో సంతకం చెయ్యమన్నాడు.

''పనయిపోయినట్టే'' అనుకున్నా మనసులో సంతకం చేస్తూ.

''ఇదేనా'' అంటూ చేత్తో పట్టుకుని నాకు చూపించాడు. మాదే అది. అదే చెప్పాను.

డ్రాయరు సొరుగు లాగి దాన్ని అందులో పడేసి సొరుగు మూసేసి పక్కనే వున్న సిగరెట్ పెట్టె అందుకున్నాడు.

''మీరేం చేస్తారు?'' అగ్గిపుల్లతో సిగరెట్ వెలిగించి ఒక దమ్ములాగి గాలి వదుల్తూ జారిపోతున్న కళ్ళజోడు పైనుంచి నావైపు చూస్తూ అతనడిగిన తీరుకి ఒళ్ళు మండిపోయింది.

చెప్పాను రచయిత్రినని.

''మీ పెళ్లి రిజిస్టర్ అయిపోయింది. మీరూ చూసారుగా సర్టిఫికెట్‌ని'' అన్నాడు మళ్లీ సొరు...

తలూపాను చూసానన్నట్లు.

''నిన్న రిజిస్టర్ చేసారు. ఇవాళ్టికి సర్టిఫికెట్ ... చూసారా. మీకే ఆఫీసులోనూ ఇంత తొందర... వదు. ఒక్క మా ఆఫీసులో తప్ప'' అంటూ ... మీద పెట్టి దానిమీద పేపర్ వెయిట్ ... గాలికి ఎగిరిపోకుండా.

''అవునండీ తెల్సు.''

''తెలుసా? ఎలా?'' అన్నాడు మళ్ళీ అదే చూపు కళ్లజోడుపైనుంచి.

''ఈ ఆఫీసుకి రావడం ఇది నాలుగోసారి. వచ్చినప్పుడల్లా దగ్గర దగ్గర ఇరవై నిముషాలకన్నా పట్టేది తిరిగి వెళ్లడానికి. ఆ టైములో పరిశీలిస్తూ వుండేదానిని. ఎంతయినా రచయిత్రిని కదా. చుట్టూ వున్న పరిసరాలని గమనించడం మాకలవాటేనండీ'' అన్నాను నదురూ బెదురూ లేకుండా.

అలా చెప్పేటప్పుడు కొత్తగా కూడా ఏమీ అన్పించలేదు.

''ఎందులో అచ్చవుతుంటాయి మీ రచనలు?'' ఏమనుకున్నాడో సిగరెట్ యాష్ట్రేలో పడేసాడు.

''దాదాపుగా అన్ని పత్రికల్లో.''

''ఇక్కడ మీకింకో విషయం చెప్పాలండీ. అవినీతి వేళ్ళూనికుని వున్న మన ప్రభుత్వ ఆఫీసుల్లో ఇంత నిజాయితీ నేనెక్కడా చూడలేదండీ. అందుకే మీ ఆఫీసుని ఇన్స్‌ఫిరేషన్‌గా తీసుకుని కథ రాశాను. అది తెలుగు సాహితీ సమాఖ్యవాళ్ళు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏడాదికోసారి ప్రచురించే కథల సంపుటిలో అచ్చుకి కూడా వెళ్లిపోయింది. వచ్చే ఉగాదినాడు ముఖ్యమంత్రిగారితో ఆవిష్కరణ కార్యక్రమం వుంది. మీ అడ్రసు చెప్పండి. మీక్కూడా ఇన్విటేషన్ పంపేలా చూస్తానంటూ'' తెల్ల కాగితాన్ని ఆయన ముందుకి జరిపాను.

''ఆ...అంత టైము మాకెక్కడుంటుందిగానీ ఏదో...ముఖ్యమంత్రిగారంటున్నారు కాబట్టి ... చేస్తాను'' అన్నాడు నాకు నా మేరేజ్ సర్టిఫికెట్‌తోపాటు అడ్రస్ స్లిప్ కూడా నాకందిస్తూ.

''థాంక్సండీ ఇంతకాలానికి మా నిజాయితీకి ఒక గుర్తింపు తేబోతున్న మీకు'' అంటూ శరీరం మొత్తం కదిలేట్టు నవ్వాడు.

అప్పుడు అనుమానం వచ్చింది నాకు నిజంగా అతను నా మాటలు నమ్మాడా లేదా అని.

ఎనీహౌ నా పనయిపోయింది.

''వస్తానండీ'' అంటూ వెనుదిరగాను. అతనింకా నవ్వుతూనే వున్నాడు.

నవ్వుతున్నప్పుడు కదుల్తున్న అతని శరీరం చూడడానికి అచ్చం బాగా బలిసిన పందికొక్కు నడవలేక నడుస్తున్నట్లు అన్పించి అసహ్యంతో కేబిన్ దాటాను.

ఆ రోజు రాత్రి మావారు నాకో అభినందన ... ఏర్పాటు చేసారు. మా గదిలో ఒకటే కానుకల వర్షం.

★